01ATP14F_01ATP14F.qxd 14-09-2025 PM 11:48 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు : 04


# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



స్వామివారిని దర్శించుకుని వస్తున్న లోక్ సభ స్పీకర్, శాసనసభ స్పీకర్, పురందేశ్వరి, రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే పరిటాల సునీత

**- వేదపండితుల ఆశీర్వాదాలు, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరణ**
**- స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష**

**రాప్తాడు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా ఆమె తిరుమల క్షేత్రానికి వెళ్లారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, పురందరేశ్వరి, రఘురామ కృష్ణంరాజు తదితరులతో కలసి ప్రత్యేకంగా స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచణాలు అందజేశారు. అలాగే స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ స్వామి వారిని ఎప్పుడు దర్శించుకున్నా.. మనసుకు ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని ఎమ్మెల్యే సునీత కోరుకున్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**- వేదపండితుల ఆశీర్వాదాలు, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరణ - ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని వేడుకోలు**



సహచర ఎమ్మెల్యేలతో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో**


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఎల్లప్పుడూ ఉండాలని, ఏపి ప్రజల భవిష్యత్ కోసం చంద్రబాబు మరో 20 ఏళ్ళ ముఖ్యమంత్రిగా సేవలు అందించాలని కోరుకున్నానని, తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలియజేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా పుట్టపర్తి ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి తిరుమల క్షేత్రానికి వెళ్లారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మహిళా సాధికారత కమిటీ పార్లమెంట్ చైర్మన్ పురందరేశ్వరి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తదితరులతో కలసి ప్రత్యేకంగా స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచణాలు అందజేశారు. అలాగే స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తిరుపతి శివారులోని రాహుల్ కన్వెన్షన్‌లో రెండు రోజులపాటు జరగనున్న నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్లమెంటరీ లెజిస్టేటివ్ కమిటీస్ ఆన్ ఎన్పవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (తొలి సాధికారత సదస్సు) కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ..ఎంతో సమర్థవంతమైన పరిపాలన అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పుట్టపర్తి నియోజకవర్గ తొలి మహిళా ఎమ్మెల్యేగా పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా. చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికే ఎంతో పారదర్శకంగా రాష్ట్రంలో మహిళా సాధికారికత పాలన సాగుతోందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో బాలికలకు విద్య, మహిళలకు ఆర్థిక, ఆరోగ్య, మహిళల సంరక్షణ, మహిళల భద్రత, మహిళలకు సమాన హక్కులు, పాలన పరంగా మహిళలకు ప్రాధాన్యత కల్పించి పెద్దపీట వేశారన్నారు. మహిళలను అన్ని విధాలుగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో మహిళలతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి ఏటా 15000 చొప్పున వారి తల్లి ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు. అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రాజకీయ పార్టీలోనే కాకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు. ఈరోజు ఎమ్మెల్యేగా పుట్టపర్తి నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నాను. అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత మంత్రి నారాలోకేష్ నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేశారని చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు.

# పల్లెల్లో వేడెక్కనున్న రాజకీయాలు

**- స్థానిక సంస్థల ఎన్నికల తాత్కాలిక షెడ్యూల్ ను విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం**
**- అధికార పార్టీ నేతల చుట్టూ తిరుగుతున్న ఆశవాహులు**

**కంబదూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మూడు నెలల ముందే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. 2026 జనవరి నెలలో ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తాత్కాలిక షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. కంబదూరు మండలంలో 42 గ్రామాలుండగా 12 పంచాయతీలున్నాయి . మండల వ్యాప్తంగా 140 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో 15 ఎంపిటీసి స్థానాలు, 1 జడ్పిటిసి స్థానాలున్నాయి. సాధారణ సమయానికంటే మూడు నెలల ముందే ఎన్నికలు జరపనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో కంబదూరు మండలంలో ఆశావాహులు ఉత్సాహంగా కనిపిస్తున్నారు. తొలుత పంచాయతీ ఎన్నికలు జరగనుండం తో గ్రామాల్లో రాజకీయ వాతావరణం ఇప్పుడిప్పుడే వేడెక్కనుంది. గ్రామ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పడంతో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటినుంచే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. ఆయా పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయని భావి స్తున్న పలువురు కూటమి ప్రభుత్వంలో అధి కారంలో ఉన్న ముఖ్య నేతలు చుట్టూ తిరుగు తున్నారు. పంచాయతీల పట్టు కోసం ఆశా వాహులు చేయని ప్రయత్నం అంటూ లేదు .గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పటి అధికార వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కంబ దూరు మండలంలో 12 పంచాయతీలకు గాను 11 పంచాయతీలను కైవసం చేసుకోగా చెన్నంపల్లి ఒక పంచాయతీ లో మాత్రమే టిడిపి విజయం సాధించింది. అయితే సాంప్రదాయ ప్రకారం ఎప్పుడు లాగే ప్రస్తుత అధికార పార్టీనే విజయ బావుటా ఎగరవేయునుందా అధికార టిడిపీ, ప్రతిపక్ష వైసీపీ, కాంగ్రెస్ వామపక్షాల వ్యూహాలు ఏంటి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు పట్టం కట్టనున్నారు అనేది తెలియాలంటే మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.









# మహిళలు రైళ్లు, విమానాలు నడుపుతున్నారు

**- డ్వాక్రా సంఘాల దగ్గర నుంచి పెద్ద పెద్ద కంపెనీలు నడిపిస్తున్నారు - మహిళలు రాణించని రంగమే లేదు.. ఎమ్మెల్యే పరిటాల సునీత**
**- మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత - తిరుపతిలో పలువురు ప్రముఖులతో భేటి.. ఆత్మీయ పలకరింపులు**




సహచర ఎమ్మెల్యేలతో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు రైళ్లు, విమానాలు కూడా నడుపుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తిరుపతిలో జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సులో ఆమె పాల్గొన్నారు. తిరుపతి శివారులోని రాహుల్ కన్వెన్షన్‌లో రెండు రోజులపాటు మహిళా సాధికారతపై పార్లమెంటరీ, శాసనసభ కమిటీల మొదటి జాతీయ సమావేశం నిర్వహించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్, సభాపతి అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి, శాసనసభ మహిళా కమిటీ ఛైర్‌పర్సన్ గౌరు చరిత ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పార్లమెంటుతో పాటు రాష్ట్రాల అసెంబ్లీల నుంచి దాదాపు 250 మంది మహిళా ప్రజాప్రతినిధులు హాజరవగా ఇందులో ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో ఆమె ప్రత్యేకంగా భేటి అయ్యారు. పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరితో పాటు పలువురు ప్రముఖుల్నికలిసి ప్రత్యేకంగా ముచ్చటించారు. రాజకీయాలతో పాటు పలు అంశాల గురించి చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా సదస్సునుద్దేశించి ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ఇలాంటి సమావేశాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రస్తుతం మహిళలకు రాజకీయాలతో పాటు ఇతర రంగాల్లో ఎదురవుతున్న సవాళ్ల గురించి చర్చించి సమస్యల పరిష్కారానికి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు అనుకుంటే ఏ రంగంలో అయినా రాణిస్తారన్నారు. ప్రస్తుతం ఏపీలో డ్వాక్రా సంఘాల దగ్గర నుంచి పెద్ద పెద్ద కంపెనీలకు సీఈఓలుగా ఉండి నడిపిస్తున్నారన్నారు. అయితే ఇంకా కొన్ని చోట్ల వివక్ష అనేది ఉందని.. దీనిని రూపుమాపేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు.

# శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేకతను కాపాడేందుకు కృషి చేస్తా

**జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**




నూతన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు స్వాగతం పలుకుతున్న పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్

**శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేకతను కాపాడేందుకు తాను కృషి చేస్తానని నూతన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్. సతీష్ కుమార్ బదిలీలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ ఆయన విషయం విధితమే. ఈ మేరకు ఆదివారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్ లో ఉదయం 11 గంటలకు బదిలీపై వెళుతున్న ఎస్పీ వి. రత్న నుండి నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీ సతీష్ కుమార్ కు పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ బ్యాండ్ నడుమ ఛాంబర్ కు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజల్లో పాల్గొని బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తాను 2016 బ్యాచ్ కు చెందిన ఐపిఎస్ ఆఫీసర్ నని, జిల్లాలో శాంతిభద్రతలు, మహిళల సంరక్షణ, సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరుగుతుందని, ప్రతి ఏరియాలో జరుగుతున్న నేరాల వివరాలను తెలుసుకుని వాటి నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలందరికీ అండగా ఉంటూ ముందుకు వెళ్తామని తెలియజేశారు.

**ఎస్పీ రత్నకు ఘన వీడ్కోలు....**

జిల్లాలో 15, నెలలు పాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ వి.రత్నకు జిల్లా పోలీస్ శాఖ సన్మాన కార్యక్రమం నిర్వహించడంతోపాటు , ఘనంగా ఆత్మీయ వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. నూతన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతలు ,నేరాల నియంత్రణ సిబ్బంది యొక్క సంక్షేమం కోసం బాగా పని చేశారని, తనవంతు కూడా జిల్లా పోలీస్ శాఖ సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం ఎస్పీ వి రత్నను నూతన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు సిబ్బంది ఎస్పీని ఓపెన్ టాప్ జీప్ పై పూల వర్షం కురిపిస్తూ తాళ్లతో లాగి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, శివ నారాయణస్వామి, హేమంత్ కుమార్ ,ఆదినారాయణ , ఏఆర్డిఎస్పి శ్రీనివాసులు , ఏవో సుజాత, సూపర్డెంట్లు సరస్వతి మల్లికార్జున ఎస్పీ గారి సిసి చిరంజీవి, ఆర్ ఐలు వలి ,మహేష్,సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నీరాజనాలు, నివాళులతో సాగిన తోపుదుర్తి భాస్కర్ రెడ్డి అంత్య క్రియలు 4లో....

**ఉరవకొండ ప్రాంతంలో**

# అధిక ధరకు యూరియా విక్రయాలు..!



- **డిమాండ్ నేపథ్యంలో 50కేజీల బస్తాకు రూ.200 వరకు అధికంగా వసూళ్ళు**
- **యూరియా కావాలంటే వేల రూపాయలు విలువచేసే మందులు కొనాల్సిందే!**
- **మందులు, ఇతరత్రా ఫెర్టిలైజర్లు కొనకుంటే యూరియా ఇవ్వని పరిస్థితులు**
- **కొనుగోలు చేసినా కొందరు వ్యాపారులు బిల్లులు ఇవ్వడంలేదంటున్న రైతులు**
- **ఉరవకొండ డివిజన్‌లో యూరియా కొరత లేదంటున్న వ్యవసాయాధికారులు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రాంతంలో యూరియా అధిక ధరకు విక్రయాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు 50 కేజీల యూరియా బస్తా 266.50 రూపాయలకు వి క్రయించాల్సి ఉండగా డిమాండ్‌ను బట్టి కొందరు వ్యాపారులు 200 నుండి 250 రూపాయలు అధికంగా వసూళు చేసుకోవడమే కాకుండా అవసరంలేని వేలాది రూపాయలు విలువచేసే ఇతరత్రా కాంప్లెక్స్ ఎరువులు, పురుగుల మందులను బలవంతంగా అంటగడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇదేమని వ్యాపారులను ప్రశ్నిస్తే తామేమీ చేయలేమని మాకు హోల్‌సేల్ డీలర్ల నుండి యూరియాతోపాటు వాటిని కూడా ఇస్తున్నారని చెప్పుకొస్తున్నారు. యూరియాను ఎంఆర్‌పీ ధరకే విక్రయించలేమని ట్రాన్స్‌పోర్టు, హమాలీలు తదితర ఖర్చులు కలుపుకుంటే బస్తా యూరియా తమకే 300 రూపాయల వరకు పడుతోందని చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే...

వరి, మొక్కజొన్న పంటలు మంచి దిగుబడి రావాలంటే యూరియా వేయడం అవసరమని రైతులు చెబుతున్నారు. అయితే యూరియా సరఫరా ప్రైవేటు కంపెనీల నుండి నేరుగా హోల్‌సేల్ డీలర్లకు అక్కడి నుండి రిటైల్ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలకు సరఫరా అవుతోంది. అయితే మండలాల్లో వరి, మొక్కజొన్న సాగైన పంట విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా సరఫరా జరుగడంలేదన్న విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం యూరియాను ప్రైవేటు డీలర్లకు ఎంత మేర కేటాయిస్తోందో అదే తరహాలో రైతు సేవా కేంద్రాలకు కూడా కేటాయిస్తే సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని రైతులు చెబుతున్నారు. అప్పుడు ప్రైవేటు డీలర్లవద్ద యూరియా కోసం అభ్యర్థించే పరిస్థితులు తొలగిపోతాయని చెబుతున్నారు. ఒక క్వింటాల్ యూరియా కావాలంటే తాము అవసరం లేకపోయినా వేలాది రూపాయలు విలువచేసే ఇతరత్రా కాంప్లెక్స్ ఎరువులు, పురుగుల మందులను తప్పనిసరి పరిస్థితుల్లో కొనగోలు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. పైగా యూరియా కొనగోళ్లకు సంబంధించి కొందరు వ్యాపారులు బిల్లులు కూడా ఇవ్వడంలేదని బిల్లు కావాలని అడిగితే మీకు యూరియా కావాలా బిల్లు కావాలా అని ప్రశ్నిస్తున్నారని చెబుతున్నారు. గత్యంతరంలేని పరిస్థితుల్లో పంటలను నష్టపోకూడదన్న ఉద్దేశంతో దాదాపు రెట్టింపు ధరకు యూరియా, అవసరంలేని ఎరువులు, మందులు కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు:**



ఏడీఏ ఎస్.సత్యనారాయణ

యూరియా అధిక ధరలకు ఎవరైనా విక్రయిస్తే రైతులు తమ దృష్టికి తీసుకొస్తే దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ స్పష్టం చేశారు. అధిక ధరలకు యూరియా విక్రయాలు జరుగుతున్నా యన్న విషయమై 'ప్రభాతవార్త' ఏడీఏను వివరణ కోరింది. దీంతో ఆయన మాట్లాడుతూ యూరియా కొరత లేదని ఉరవకొండ డివిజన్‌లోని 4 మండలాల్లో సాగు విస్తీర్ణం 55,147 హెక్టార్లుకాగా ఇప్పటివరకు 57,590.5 హెక్టార్లలో పంటలు సాగయ్యాయన్నారు. ఖరీఫ్ సాగుకు 1,570.3 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఆగస్టు నెలాఖరు వరకు 1,120 మెట్రిక్ టన్నులు, ఇప్పటివరకు మొత్తం 1,240 మెట్రిక్ టన్నులు సరఫరా చేయగలిగాయన్నారు. మరో 339.3 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి కావాల్సి ఉందన్నారు.

# తిరుపతిలో తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సు

**-పాల్గొన్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**







**ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

తిరుపతి శివారులోని రాహుల్ కన్వెన్షన్‌లో రెండు రోజులపాటు జరుగనున్న ఫస్ట్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్లమెంటరీ అండ్ లెజిస్లేటివ్ కమిటీస్ ఆన్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ (తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సు) ఆదివారం ప్రారంభమైంది. ఇందులో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మెన్ హరివంశ్ నారాయణ సింగ్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పార్లమెంటరీ కమిటీ (మహిళా సాధికారత), ఛైర్ పర్సన్, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జాతీయస్థాయి ముఖ్య సభ్యులు తదితరులు హాజరయ్యారు. సదస్సు సోమవారం కూడా కొనసాగనుంది.

## రాష్ట్ర కుంచటిగ వక్కలిగ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం



లక్ష్మీనారాయణకు స్వాగతం పలుకుతున్న ప్రజలు



లక్ష్మీనారాయణను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

మడకశిర సెప్టంబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పోరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణను పలు గ్రామాల ప్రజలు తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆదివారం ఘనంగా వైభవోపేతంగా సన్మానించారు. ఈనెల 3వ తేదీన విజయవాడలోని బీసి భవనం నందు కుంచటిగ వక్కలిగ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణం చేసిన తరువాత ఆదివారం పెన్నయ్యబావి, మెళవాయి, సింగేపల్లి, పాపసానిపల్లి, సిద్ధగిరి, జక్కేపల్లి, గుడ్డంపల్లి, యు.రంగాపురం గ్రామస్తులు లక్ష్మీనారాయణను, మాజీ సర్పంచ్ చంద్రప్పలను ఘనంగా సన్మానించారు. లక్ష్మీనారాయణ, చంద్రప్పలు పెన్నయ్యబావి దగ్గరకు చేరుకోగానే డిజే సౌండ్ లతో మేళతాళాలతో తప్పట్లతో స్వాగతం పలికి పసుపు రంగు పూలను చల్లుతూ భారీ ఊరేగింపుగా తీసుకెళుతూ ఆయా గ్రామాలకు చేరుకోగానే వారికి హారతులిచ్చి పూలమాలలతో గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఊరేగింపులో అడుగు అడుగునా జేజేలు పలుకుతూ నృత్యాలు చేస్తూ ఆనంద డోలికల్లో తేలియాడుతూ వారికి ఘన స్వాగతం పలుకుతూ గజమాలలు, పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులకు ఆత్మీయ సత్కారం

గోరంట్ల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



గజమాలతో సత్కరిస్తున్న మండల నాయకులు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల ఎంపికలు భాగంగా పెనుగొండ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా పులేరు ఉప సర్పంచ్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీనం వాండ్ల పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులను మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని జీనం వాండ్లపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం మండల పార్టీ నాయకులు మండల కేంద్రం వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, మండల సీనియర్ నాయకులు రాణా ప్రతాప్ సింగ్, ఎంపీటీసీ సోమశేఖర్, పొదిలి సర్పంచ్ రామాంజనేయులు, కృప సత్యనారాయణ, హేమ సుందర్ రెడ్డి తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పెనుగొండ నియోజకవర్గం నూతనంగా ఎంపికైన శ్రీనివాసులను పార్టీ నాయకులు గజమాలతో సన్మానించి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణ సంకీర్తనలను పాడుతూ ఊరేగింపు



కృష్ణునిపై భజన చేస్తూ ఊరేగుతున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి సమీపంలోని ఎంఎం పాళ్యం గ్రామంలో వెలిసిన దత్తత్రేయ స్వామి దేవాలయం వద్ద నుంచి ఇస్కాన్ టెంపుల్‌వారు శ్రీకృష్ణునిపై ప్రత్యేకంగా పూజలు నిర్వహించి శ్రీకృష్ణుని మూల విరాట్‌ను అగళి పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ వేడుకలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితులు రెండు రోజులపాటు పూజలు, అర్చనలు నిర్వహించారు. కృష్ణునిపై పుర వీధుల్లో పాటలు పాడుతూ మంగళవాయిద్యాలు చేస్తూ హరినామ సంకీర్తనలతో హారేకృష్ణ ఇస్కాన్ టెంపుల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరినామ సంకీర్తనతో అగళి పుర వీధులు మారుమ్రోగాయి. అనంతరం అభిషేకాలు, వివిధ రకాల పూలతో స్వాములకు పూజలు నిర్వహించారు. ప్రవచనాలు కూడా చేశారు. భక్తులందరూ శ్రీకృష్ణునిపై పాటలు పాడుతూ నృత్యం చేశారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి

అగళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో దాసేగౌడనపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుని ఆహ్వానం మేరకు అతని కొడుకు నామకరణంలో జడ్పిటిసి ఉమేష్ పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, రమేష్, శివకుమార్, రంగ, సునీల్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపిలోనే కురుబలకు ప్రత్యేక ప్రాధాన్యత

- రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్



ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు శివ

హిందూపురం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కురుబ కులస్తులకు రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యత ను అధినేత జగన్మోహన్ రెడ్డి కల్పించాలని కురువ వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గస్థాయి కురువ కులస్తుల సమావేశానికి కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రామకృష్ణ తో పాటు మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కురుబ ల ఆత్మీయ సమావేశం హిందూపురంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కురుబ కుల బంధువులందరిని రాజకీయంగా చైతన్యపరిచి అందరికీ సముచితమైన స్థానం కల్పిస్తూ అండదండగా ఉంటానని తెలిపారు. అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో ఇలాగే ముందుకు వెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మన కురుబల సత్తా చాటాలని తెలిపారు. హిందూపురంలో ఉన్నటువంటి కురుబ కుల బంధువులందరూ మన ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి దీపికపై చల్లని ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరు అందుకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కురుబలు పాల్గొన్నారు.

## సంతానసాఫల్యం పైఅవగాహన సదస్సు



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురంసెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్న గుండెగౌడ ఆసుపత్రినందు ఆదివారం ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని డాక్టర్ గుండెగౌడ ఆధ్వర్యంలో తుమకూరు నుండి విచ్చేసిన డాక్టర్ చైత్ర కృష్ణ దాదాపు 80 మందికి వైద్య పరీక్షలతో పాటు అవగాహన సదస్సును నిర్వహించారు. తుమకూరు నగరంలోని ఇందిరా ఐవిఎఫ్ హాస్పిటల్ వారి సహకారంతోఉచిత సంతాన సాఫల్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు డాక్టర్ గుండెగౌడ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతానం లేని కారణంగా ఎంతోమంది వివిధ ప్రాంతాలకు వెళ్లి సంతాన సాపల్యంపై చికిత్స తో పాటు అవగాహన పొందుతున్నట్లు దీని ఉద్దేశంగా అమరాపురంలో గుండె గౌడ ఆసుపత్రిలో అవగాహనతో పాటు సంతాన సాఫల్యంపై ఇబ్బందులు పడే వారికి సూచనలు సలహాలను అందజేసినట్లు డాక్టర్ చైత్ర కృష్ణ తెలిపారు ఉచితసంతాన సాఫల్య శిబిరమునకు విచ్చేసిన బాధితులు ఈ కార్యక్రమం ద్వారా తనకు ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి, ప్రాణదాతలుగా నిలవండి

- బిజెపి మండల కన్వీనర్: దేవర రామ్మోహన్

తాడిమర్రి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)




దేశ ప్రధాని నరేంద్రమోడీ, మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా నేడు( సోమవారం) ధర్మవరం ఎన్ డి ఏ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతోందని ఈ కార్యక్రమానికి మండలం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు ఎన్డీఏ కార్యాలయానికి చేరుకొని రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. అలాగే చెట్లు నాటడం, స్వచ్ఛభారత్ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి అభిమాన నాయకులు నరేంద్ర మోడీ, సత్య కుమార్ యాదవ్ లకు జన్మదిన శుభాకాంక్షలు తెలపాలని కోరారు.

## శ్రీరామ్‌ను పరామర్శించిన గోరంట్ల జనసైనికులు

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



ఆసుపత్రిలో పరామర్శిస్తున్న మండల అధ్యక్షులు

గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరికాలనీ ప్రాంతానికి చెందిన మండల జనసేన నాయకుడు, నేత కార్మికుడు ధర్మవరం శ్రీరామ్ ఇటీవల అనారోగ్యానికి గురై హిందూపురంలో చికిత్సలు పొందుతున్న నేపథ్యంలో గోరంట్ల మండల జనసేన అధ్యక్షులు సంతోష్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని తేజ నర్సింగ్ హోమ్‌లో హార్ట్ బ్లడ్ క్లాట్‌కు చికిత్సలు పొందుతున్న నేపథ్యంలో సంతోష్‌తో పాటు వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ గుంటిపల్లి నగేష్, తిరుపాల్, గోవిందప్ప, గాజుల రమేష్, తదితరులు శ్రీరామ్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి మున్సిపాలిటీ లోని చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి ం ఎ్ ఐ నా ధ్ ెం డ్డి పరిశీలించారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులతో స్నానపు ఘాట్స్, పుడా చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి పనులను స్థానిక కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు,నాయకులు తో కలిసి పల్లె పరిశీలించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న పనులపై అక్కడే ఉన్న సంబంధిత ఇంజనీర్లతో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఎంతో పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులకు సూచించారు. అంతకుముందు పుట్టపర్తి సాయి ఆరామం లో టిడిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ షేక్ దిల్షాద్ కుమారుడు షేక్ నౌషాద్ వివాహానికి మాజీ మంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామాంజనేయులు,సాలక్క శ్రీనివాసులు,గంగాధర్ నాయుడు,సామకోటి ఆదినారాయణ,టీడీపీ యువ నాయకులు రామారావు, కౌన్సిలర్ లక్ష్మీపతి, శ్రీరామ్ రెడ్డి , ముమ్మినేని వెంకట్ రాముడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాం ,మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఓబులేసు, శుభచంద్ర,గంగాధర్, ఉమాపతి,సుధాకర్, జయప్రకాష్, పుల్లప్ప ,సురేష్ చౌదరి, మురళి, కృష్ణ ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు అబ్దుల్లా ,లాయర్ హరికృష్ణ, సూర్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



వివాహ కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాళ్ళపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నజీర్ అహ్మద్ అన్న కుమార్తె ఆయిషా వివాహం రాళ్ళపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, ప్రధానకార్యదర్శి శ్రీనాథ్,కొంకల్లు క్రిష్ణమూర్తి,సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాష్, మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, మైనారిటీ కార్పోరేషన్ డైరెక్టర్ భక్తర్, బూదిపల్లి జయరామప్ప,మాజీ ఎంపిటిసి లు భోజరాజు, రాజేంద్ర, క్రిష్టప్ప, వెంకటేష్,బాదిపల్లెప్ప,జైపాల్,ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ఆకుపూజలు



అన్నదాన కార్యక్రమం దృశ్యం

అమరాపురం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని వలస గ్రామపంచాయతీ పరిధిలోని నడలుడం గ్రామంలో వెలసిన పురాతన కాలం నాటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి ఆలయ కమిటీ ఛైర్మన్ చిత్ర శేఖర్ మరియు గ్రామ ప్రజల సమక్షంలో విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా స్వామివారికి 101 తమలపాకులతో అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరైనారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అర్చకుడు మహేశచారి అందించారు. అలానే అంపన్న కుమారుడు ప్రశాంత్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవస్థాన ప్రాంగణంలో హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ చిత్ర శేఖర్ మాట్లాడుతూ నడవడం గ్రామానికి మంచి జరగాలని సంకల్పంతో అదే విధంగా లోకకళ్యాణార్థం భగవంతుని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలను నిర్వహించారు.

## చదువు "పది"లోపే..."గంధం" ట్యాలెంట్ ఘనం

-"గంధం" ట్యాలెంట్...లక్ష్యం అకాడమీ యాప్ రూపకల్పన



చిన్నారిని సన్మానిస్తున్న అకాడమీ నిర్వాహకులు

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

వయసు చిన్నది అయినా విద్య పదవ తరగతి లోపే అయినా తన మెదడులోని మేధాశక్తికి పదును పెట్టి ఏకంగా విద్యార్థులకు, విద్యా సంస్థలకు ఉపయోగపడే ఒక వినూత్న యాప్‌ను రూపొందించి అందరి మన్ననలు పొందాడు గోరంట్లకు చెందిన చిన్నారి గంధం ధీరజ్. గోరంట్ల పట్టణంలోని లక్ష్యం అకాడమీ ఇనిస్టిట్యూట్ విద్యార్థులకు సంస్థ నిర్వాహకులకు ఉపయోగపడే విధంగా గత కొంతకాలంగా చిన్నారి గంధం ధీరజ్ తన మేధోశక్తిని ఉపయోగించి ఒక యాప్‌ను ఆ అకాడమీ పేరిట రూపొందించారు. ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆ సంఘం అధ్యక్షులు రఘురామిరెడ్డి చేతుల మీదుగా గంధం ధీరజ్ తయారుచేసిన యాప్‌ను ప్రారంభించారు. ఈ యాప్ వల్ల అకాడమీలోని విద్యార్థుల వివరాలు హాజరు శాతం వారి ఫలితాల శాతం, ఫీజుల వివరాలు తదితర ఎన్నో సౌకర్యాలను అందులో పొందుపరచడం జరిగిందని ఈ యాప్ వల్ల విద్యార్థులకు సంస్థ నిర్వాహకులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అకాడమీ నిర్వాహకులు లక్ష్మినారాయణ ఆనందం వ్యక్తం చేస్తూ గంధం ధీరజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారి గంధం ధీరజ్‌తో పాటు తండ్రి గంధం శ్రీధర్‌లను అకాడమీ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ముదిగుబ్బ ఏపీడబ్ల్యూజే కమిటీకి కొత్త నాయకత్వం

ముదిగుబ్బ, ఆగస్టు 14 ప్రభాతవార్త

ముదిగుబ్బ మండలంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీడబ్ల్యూజే) నూతన కమిటీ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎన్నికలలో సవారి సూరి మండల గౌరవాధ్యక్షుడిగా, వెంకటనాయుడు మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎన్నికల అనంతరం శుభాకాంక్షలు తెలిపిన పలువురు జర్నలిస్టులు, నాయకులు కొత్త కమిటీతో యూనియన్ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో ఏపీడబ్ల్యూజే కార్యకలాపాలు మరింత చురుకుగా సాగేందుకు నూతన కమిటీ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.

## ఎంపి పార్థసారథి వెంట...దేవుని సన్నిధిలో దేవా



దర్శనం అనంతరం ఆలయం ముందు ఎంపి బృందం

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారధితో కలిసి తిరుమలలో దేవదేవుడు శ్రీవెంకటేశ్వరస్వామిని శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొత్తపల్లి నరసింహులు బృందం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వారికి ప్రత్యేక దర్శనాన్ని కల్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

లేపాక్షి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీవీరభద్ర ఆలయాన్ని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి దినేష్‌కుమార్‌సింగ్ ఆదివారం సందర్శించార. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మండపంలోని లేపాక్షి డిజైన్లు, నాట్యమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, పైకప్పుకు వేసిన తైలవర్ణ చిత్రాల చరిత్రను తెలుసుకున్నారు. వేలాడే స్తంభాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గాదేవి వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఈఒ నరసింహమూర్తిలు కర్ణాటక హైకోర్టు జడ్జిని సత్కరించారు. అనంతరం లేపాక్షి నంది విగ్రహాన్ని సందర్శించారు. వారి వెంట హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర వున్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్‌ను సత్కరించిన అన్నదాన కమిటీ సభ్యులు



పర్యాటకశాఖ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

లేపాక్షి వీరభద్ర అన్నదాన కమిటీ సభ్యులు నూతనంగా ఎంపికైన రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్పను ఘనంగా సత్కరించారు. పర్యాటకశాఖ డైరెక్టర్‌గా ఎంపిక చేస్తూ శనివారం సాయంత్రం జయప్పకు ఉత్తర్వులు అందాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్, అంజనరెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్, లక్ష్మినారాయణరెడ్డి, వీరన్న, హనుమంతు, తదితరులు ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అదేవిధంగా జయప్ప స్వగృహంలో పలువురు టిడిపి నాయకులు మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సదాశివరెడ్డి, గోవిందు, డిష్ మంజు, కొండూరు ప్రభాకర్‌రెడ్డి ఆయనను ఘనంగా సత్కరించారు.

## హైవేలో కంటైనర్‌ను ఢీకొన్న కారు...

అనంత వాసులకు తీవ్ర గాయాలు.



కంటైనర్‌ను ఢీ కొన్న కారు, గాయపడిన వారిని తరలిస్తున్న దృశ్యం.

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని 44వ జాతీయ రహదారి పాలసముద్రం సమీపంలోని కే హోటల్ వద్ద ఆదివారం ఉదయం కంటైనర్‌ను స్కార్పియో కారు ఢీకొన్న సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో అనంతపురం పట్టణానికి చెందిన మనోహర్, విజయకుమారి, చరణా మాగిలా, రస్తనామాగిలాలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను నేషనల్ హైవే అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాల్లోకెళితే అనంతపురం చెందిన బాధితులు సొంత పనుల నిమిత్తం బెంగళూరు వెళ్లి తిరిగి అనంతపురం వెళుతున్న సందర్భంలో నేషనల్ హైవేలోని కే హోటల్ వద్ద ఎదురుగా వెళుతున్న కంటైనర్‌ను ఓవర్ టేక్ చేయబోయి వీలుకాక వెనుక వైపు నుండి ఆ కంటైనర్‌ను ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది.

## మోడీ జననం నాడు...సేవ పక్షోత్సవాలు

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన కార్యక్రమాలు నిర్వహించారు. నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సేవా పక్షోత్సవాల కార్యక్రమాలను మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమం ఇన్‌చార్జ్ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ పూల గంగాధర్, కో కన్వీనర్లు వెంకటాచలం, కాచర్ల హరీష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేదర శ్రీనివాసులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, బాలకృష్ణ, శంకర్, వడల చంద్రారెడ్డి, కళ్యాణ్, జయరాంనాయక్, వెంకటేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజనమ్మ, లక్ష్మీపార్వతిబాయి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మోడీ జన్మదిన వేడుకల్లో బిజెపి నాయకులు



## కూటమి పాలనలో చెరువులకు మహర్దశ







చెరువుగట్లు, తూములు, కట్ట కాలువల మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని సాగునీటి సంఘం అధ్యక్షులు చిలమత్తూరు కిషోర్, పాతచామలపల్లి విశ్వనాథ్‌రెడ్డి, కోడూరు గడ్డం కిష్టప్ప ఆధ్వర్యంలో ఇరిగేషన్ డిఈఈ శైలేశ్వర్, ఏఈఈ గౌతంనారాయణ సూచనల మేరకు ఆదివారం చిలమత్తూరు, పాతచామలపల్లి, భూపసముద్రం, కోడూరు చెరువుల మరమ్మతులు ప్రారంభించారు. గ్రామాల్లో సాగు మరియు తాగునీటి అవసరాల కోసం నీటి వృధాను అరికట్టడానికి చెరువుగట్లు, తూములు, కట్ట కాలువలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రైతులు తమ పరిధిలోని గ్రామాల్లో చెరువుల మరమ్మతులు ఏవైనా వుంటే ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సాగునీటి సంఘాల అధ్యక్షులు తెలిపారు.

03ATP14_03ATP14.qxd 14-09-2025 PM 11:45 Page 1



## దండు శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపిన నిదనవాడ టిడిపి నేతలు


దండు శ్రీనివాసులుకు పూల బొకేను ఇస్తున్న నటిడిపి నేతలు

శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

.తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివా సులు ఇటీవల శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నియమించిన సందర్భంగా మండల పరిధిలోని నిదనవాడ గ్రామ టీడీపీ నేతలు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శింగంరెడ్డి లక్ష్మిరెడ్డి, చింత భాస్కర్‌రెడ్డి, చింత మహేందర్‌రెడ్డి, చింత జనార్ధన్‌రెడ్డి, చింత ఆనంద్‌రెడ్డి, నగరూరు పెద్దన్న తదితరులు ఉన్నారు.

## హజరత్ సయ్యద్ మసూద్ గాజీ స్వామిని దర్శించుకున్న యాటా వెంకట సుబ్బన్న


మసూద్ స్వామి పూజా కార్యక్రమం లో యాటా వెంకట సుబ్బన్న

శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలిసిన హజరత్ సయ్యద్ మసూద్ గాజీ స్వామి వారిని ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి శాశ్వత సభ్యుడు, మాజీ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ యాటా వెంకట సుబ్బన్న స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ప్రార్థించినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


అల్లాబకష్(ఫైల్ ఫోటో)

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :

స్థానిక వెంకటసాయి ఐటిఐ సమీపంలోని హైవే రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కదిరి వాసి బూదిలి అల్లాబకష్(50) మృతి చెందినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మృతుడు అల్లాబకష్ బీడీ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. ఇందులో భాగంగా అతని చిన్న కుమారుడుతో కలసి ద్విచక్ర వాహనంలో బాగేపల్లికివెళుతుండా ఎదురుగా వచ్చిన కారు ఢీ కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో అల్లాబకష్ తీవ్రంగా, అయాజ్ స్వల్పంగా గాయపడ్డారన్నారు. అల్లాబకష్‌ను 108 వాహనంలో తరలిస్తుండగా మృతి చెందాడన్నారు. స్వలంగా గాయపడ్డ అయాజ్‌ను స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసిన అనంతరం కదిరికి తరిలించినట్లు తెలిపారు. మృతుని భార్య ముబీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి వెల్లడించారు. పోస్టు మార్టం కొరకు శవాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

## చెట్లను నిట్ట నిలువునా నరికేస్తున్నారు


రోడ్డు ప్రక్కన చెట్లను నరుకు తున్న దృశ్యం

తలుపుల, సెప్టెంబర్14, ప్రభాతవార్త ::

విచ్చలవిడిగా చెట్లను నరికేస్తున్నారు :: రోడ్ల పక్కన ఉన్న చెట్లను సైతం వదలడం లేదు :: మండల కేంద్రం నుంచి అనునిత్యం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న కలప :: చెట్లను నరకడం మనుషులను చంపడం కంటే దారుణమన్న సుప్రీం : చెట్లు నరికితే చెట్టుకు లక్ష జరిమానా సైతం విధించిన సుప్రీంకోర్టు :: చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అటవీ శాఖ అధికారులు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ఆ చెట్లే మానవాళి మనుగడకు ఆయు పట్టు. అలాంటి చెట్లను నేడు నిట్టనిలువునా నరికేస్తున్నారు. మండల కేంద్రం నుంచి ఓబుల రెడ్డిపల్లికి పోయే దారిలో పొలిమేరమ్మ సమీపంలో కొంతమంది అక్రమార్కులు రోడ్డు ప్రక్కన అవెన్యూ ప్లాంటేషన్ కింద పెంచిన వృక్షాలను నరికేస్తున్నారు. దాదాపు మూడు కిలోమీటర్లు రోడ్డుకు ఇరుపక్క చెట్లు ఉండడంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. చెట్లను నరకడం మనుషలను చంపడం కంటే దారుణమని సుప్రీంకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. చెట్లను నరికితే ఒక్కో చెట్టుకు లక్ష జరిమానా సైతం సుప్రీం విధించింది. ఇవేమీ తమకు పట్టవంటూ ధన వ్యామోహంతో విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. అడ్డుకోవాల్సిన రెవెన్యూ అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. చెట్లను సంరక్షించడానికి తీసుకొచ్చిన వాల్టా చట్టానికి పదులు పెట్టడం లేదు. పర్యావసనంగా చెట్లు నానాటికి అంతరించిపోతున్నాయి. ప్రధానంగా పట్టా భూములే కాకుండా ప్రభుత్వ భూములను సైతం వదలడం లేదు. ముఖ్యంగా చింత, కానుగా, వేప, తుమ్మ వంటి వాటికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో మండలం నుంచి అనునిత్యం ఇతర ప్రాంతాలకు సరుకు రవాణా చేస్తున్నారు. ఇకపోతే మండలంలో ఇటుక బట్టీల కోసమని గ్రామాల్లో పెద్ద ఎత్తున చెట్లను నరికేస్తున్నారు. హోటల్ యజమానులు సైతం తమ స్వలాభం కోసం అటవీ సంపదను కొల్లగొడుతున్నారు. కన్నతల్లి లాంటి చెట్లు అక్రమార్కుల గొడ్డలి వేటకు బలి అవుతుండడంతో, మనకు ప్రాణవాయువు, వర్షాలు కురిపించే చెట్లు కనుమరుగు అవుతుండడంతో నేడు వర్షాలు కురవక త్రాగడానికి నీరు చిక్కని పరిస్థితులు సైతం ఏర్పడ్డ దాఖలాలు లేకపోలేదు. ఇది ఇలాగే కొనసాగితే తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు ప్రభుత్వ భూముల్లో, అడవుల్లో రక్షణ కల్పించకపోతే నేడు పచ్చగా ఉన్న అడవులు బీడు మైదానంగా మారే పరిస్థితి ఉందన్నారు. అడవులను ఆలనా పాలన రక్షించేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగాన్ని నియమించింది. ఇంతమంది పనిచేస్తున్న కలప అక్రమ రవాణాను అరికట్టలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## సొంత ప్రాంత గుళ్లకు, చదువుకున్న స్కూల్‌కు సాయం - వానవోలు పూర్వపు విద్యార్థుల...అపూర్వ సాయం


హై స్కూల్‌కు ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం


ఆలయాలకు ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని వానవోలు ప్రభుత్వ హైస్కూల్లో 1988-89లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వపు విద్యార్థులు తమ ప్రాంతంలోని రెండు ఆలయాల అభివృద్ధికి మరియు చదువు నేర్చుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతుగా విరాళాలు అందజేసి తమ దైవభక్తిని పాఠశాలపై వున్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పూర్వపు విద్యార్థులు తమ సొంత పంచాయతీలోని కస్తూరి రంగనాథస్వామి ఆలయ అభివృద్ధి కోసం 12,500 రూపాయలు, శివాలయం అభివృద్ధి కోసం 12,500 రూపాయలు, వానవోలు ప్రభుత్వ హైస్కూల్ అభివృద్ధికి 20 వేల రూపాయల విరాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ నిర్వాహకులు మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు గట్టు చంద్రశేఖర్‌రెడ్డి, కామినేని శ్రీనివాసులు, గుత్తా ఆంజనేయులు, పద్మనాభం, శేషాద్రి శ్రీనివాసులు, శంకర, కిష్ట, నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో చదువంటే మాకిష్టం


గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పి.రమ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి, ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. అదే విధంగా గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత ఆయన సేవలను కొనియాడుతూ కార్యదర్శి పి.రమ మేడమ్ మాట్లాడుతూ.. ఆయన రాజకీయ ఖైదీగా పెరుపొందిన వ్యక్తిగా, స్వాతంత్ర సమర యోధుడు, పత్రికా రచయిత, సాహితీకారుడు, గ్రంథాలయ ఉద్యమ నాయకులు, అంతేకాకుండా ఎడిటర్, సంపాదకుడు పేరు గడించారాని అని కొనియాడారు. కార్యక్రమలో భాగంగా ఖిపుస్తక సమీక్ష రచయిత పరిచయం డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ రాసిన గుడ్ స్టూడెంట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, శిక్షకులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీరాములు, డాక్టర్ అంకె రామలిం గయ్య, రిటైర్డ్ డిఎస్‌పి ఎక్సయిస్ హరి, మహేష్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులచేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొం దించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పి.కమ్మన్న, సహాయ గ్రంథాలయాధి .కారి, డి.గోవిందు, గ్రంథాలయ సిబ్బంది ముత్యాలమ్మ, పి.శివ మ్మ మొదలగు వారు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాతను జయప్రదం చేయండి - యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా


మాట్లాడుతున్న యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యారంగ సమస్యలు ఆర్థిక ఆర్థికేతర సమస్యలపై యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాతను విజయవంతం చేయాలని ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో జరిగిన యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మిరాజా, జయచంద్రారెడ్డిలు మాట్లాడుతూ.. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి ఐఆర్‌ను ప్రకటిస్తామని నమ్మబలికి ఉద్యోగ ఉపాధ్యా యులతో లబ్ధి పొందిన తరువాత వారి న్యాయమైన సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా గడచావుని పెట్టడం చాలా హేయమైన చర్యఅన్నారు. జాతా వాహనంతో పాటు ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అనంతపురము నందు కళ్యాణదుర్గం బైపాస్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ జరుగును. కావున రణభేరి ప్రచార జాత బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా సహాధ్యక్షులు రామప్ప, సహాధ్యక్షురాలు సరళ కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి ప్రమీల, అర్జున్ సంజీవ్ కుమార్, శేఖర్, సుబ్బరాయుడు, అబ్దుల్ వహాబ్, మోడల్ స్కూల్ నాయకులు వెంకటేశులు, శివానంద, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్స్‌జిల్లా సమావేశము


సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్ కె.విజయ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ యొక్క జిల్లా సమావేశము ఆదివారం పొట్టి శ్రీరాములు స్కూల్ నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్ కె.విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమగ్ర శిక్షలో 14 సంవత్సరాలుగా పార్ట్ టైం ఉద్యోగులుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నామన్నారు. వీరికి పార్ట్ టైమ్ అనే పదాన్ని తొలగించి స్పష్టమైన జాబ్ చార్ట్ ఇచ్చి మినిమం టైం స్కేల్ అమలు చేయాలి, పెండింగ్‌లో ఉన్న ఆగస్టు నెల వేతనం వెంటనే చెల్లించాలి, సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఆర్ట్, క్రాఫ్ట్, పి.ఈ.టి, మ్యూజిక్ తదితర ఉద్యోగులు ఈ కార్యక్రమానికి పాల్గొని జిల్లా నాయకులకు క్షేత్రస్థాయి లో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్న సమస్య లను జెఏసీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ నాయ కులు జిల్లా అధ్యక్షులు ఆర్.ది వాకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సంఘ సభ్యు లు పి.చంద్రకళ, నరేంద్ర, మధు బాబు, చౌడప్ప, గీత, జంబునాథ్, రంగనాథ్, టీ.నర సింహులు, కల్పన, గౌతమి, దీప, శ్రీదేవి, కళావతి, రాజేష్, రాంప్రసాద్, సుమలత. తదితర సభ్యులు పాల్గొన్నారు.

## యాడికి కాలువకు పూర్తి స్థాయిలో నీటిని విడుదలచేయాలి

పెద్దవడుగూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని క్రిష్టిపాడు హెడ్ రెగ్యులేటర్ కాలువను ఆదివారం జిల్లా రైతు సంఘం సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి, ఏపి రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ యాడికి పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తే కాలువ క్రింద దాదాపుగా 50,000 ఎకరాలు పంటలు సాగవుతాయి కానీ గత 30 సంవత్సరాల కిందట యాడికి కాలువ నిర్మాణం చేపట్టారు కానీ దాని క్రింద పిల్ల కాలువలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదన్నారు. దానివల్ల వందల కోట్ల రూపాయలు వృధా అవుతోంది తప్ప రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా పుష్కలంగా వర్షాలు పడి ప్రాజెక్టులు నిండి వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయి తప్ప రైతులు పంటలు సాగు చేసుకోవడానికి నీటి మళ్ళింపు విషయంలో ఏమాత్రం పాలకులు దృష్టి సారించలేదన్నారు. కాలువకు నీరు విడుదల చేయకపోవడం వల్ల కాలువ శిథిలమై పరిస్థితికి వచ్చినది తక్షణమే ఆ కాలువకు నిధులు కేటాయించి కాలువ మరమ్మతులు చేయించి చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేసేందుకు పిల్లకాలువలు నిర్మాణం చేపడితే దాదాపుగా 40 గ్రామాలకు పైగా తాగునీటి బోరుబావుల్లో ఊట జలాలు పెరగడానికి చాలాపుష్కలంగా అవకాశాలు వుంటాయన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యాడికి కాలువపై దృష్టి సారించి రైతులకు నీటిని అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో తాడిపత్రి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ, వడుగూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, హుస్సేన్‌పీరా, రంగనాయకులు, సుధాకర్‌గౌడ్, ఆదిరంగారెడ్డి, బద్దెల రామాంజనేయులు, ఎం.రంగస్వామి, పటాన్ హాజివలి, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు చేస్తాం - ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

కదిరి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు చేస్తామని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీఓ హోంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశం నిరహించారు. ఈ కార్యక్రామనికి రాజారెడ్డి, వేమ యాదవ్‌లు ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అణచివేత ధోరణితో వ్యవహరిస్తున్నాయని పేర్కొ న్నారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మొత్తం ప్రభుత్వ రంగాలు ప్రైవేట్ రంగాలకు అప్పజెబు తుండటంతో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కాలరాస్తున్నాయని కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామనప్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు సురేంద్ర చౌదరి, ఆంజినేయులు, మున్సిపల్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, ఉప కార్యదర్శి మధునాయక్, కోశాధికారి బాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అ"పూర్వ" సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా కొడిగేహళ్లి పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తరువాత తాడిపత్రి పట్టణంలో శ్యాం సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 1976 నుండి 1979 వరకు విద్యను అభ్యసించి వివిధ హోదాల్లో స్థిరపడి 50 సంవత్సరాల తరువాత తాడిపత్రిలో కలుసుకోవడం పట్ల వారి ఆనందానికి అవదులు లేవు. తమకు విద్యను బోధించిన అప్పటి గరువులను వారు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కెఎస్ శ్రీనివాసరాజు, ఐఆర్ఎస్ రామకృష్ణ, ఆర్అండ్‌బి ఈఎన్‌సి నయీముల్లా, అమర్ రాజా బ్యాటరీ సిఇఒ రమణ, జిఎం గల్లా విజయ నాయుడు, డాక్టర్లు, ఎల్ఐసి డివిజన్ మేనేజర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యువతరం ప్రజాస్వామ్యం గురించి తెలుసుకోవాలి: జిల్లా సీఈఓ మహమ్మద్ హారిస్ సుమెర్ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం అవగాహన బైక్ ర్యాలీ లో జెడ్పీ సీఈవో మహమ్మద్ హారిస్ సుమేర్


బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న జడ్పీ సీఈఓ మహమ్మద్ హారిస్ సుమేర్

బళ్లారి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త: అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ వేడుక ల్లో భాగంగా, ఆదివారం నగరం లోని పాత జిల్లా కలెక్టర్ కార్యాల య ప్రాంగణంలో "నా ఓటు, నా హక్కు" అనే నినాదంతో బైక్ ర్యాలీని ప్రారంభించారు. బళ్లారి నుండి బెంగళూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించగా, ఆదివారం పది మంది అనుభవజ్ఞులైన ద్విచక్ర వాహనదారులు బెంగళూరుకు ప్రయాణించారు. జిల్లా పరిపాలన, జిల్లా పంచాయతీ మరియు సాంఘిక సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా సీఈఓ మహమ్మద్ హారిస్ సుమెర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం "నా ఓటు, నా హక్కు" పేరుతో నిర్వహించాలని ఆదేశించిన ఈ బైక్ ర్యాలీ, రాజ్యాంగం ఇచ్చిన ప్రజాస్వామ్య ప్రాముఖ్యత గురించి యువతలో అవగాహన కల్పించడం మరియు ఓటు హక్కు ప్రాథమిక విధుల గురించి యువతలో అవగాహన కల్పించడం కోసం అని అన్నారు. అదేవిధంగా,15న జిల్లా కేంద్రంలో జరిగే అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నగరంలోని డాక్టర్ జోలదరాశి దొడ్డనగౌడ రంగ మందిరంలో వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముందు, నగరంలో సైకిల్ ర్యాలీ జరుగుతుంది. ఉదయం 8 గంటలకు కొత్త జిల్లా పరిపాలన భవనం వద్ద సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తారు. అక్కడి నుండి, గడిగి చెన్నప్ప సర్కిల్, కనక దుర్గమ్మ ఆలయం, ఎస్.పి. సర్కిల్, హెచ్.ఆర్. గవియప్ప సర్కిల్ మీదుగా డాక్టర్ జోలదరాశి దొడ్డనగౌడ థియేటర్ వద్ద ర్యాలీ ముగుస్తుందని ఆయన తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి


వివాహ వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్, పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన వివాహాలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## రేపటి జీవితానికి ఈరోజు చదివే ముఖ్యం - నేటి సమాజంలో చదివే ముఖ్యం - గాండ్లపర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


అపూర్వ సమ్మేళనంలో పూర్వపు విద్యార్థులు

రాప్తాడు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

చదువు జీవితానికి వెలుగునిస్తున్నందువలన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చదువుకోవాలని మాజీ హెచ్ఎం వెంకటస్వామి తెలియజేశారు. ఆదివారం రాప్తాడు మండల పరిధి లోని గాండ్లపర్తి గ్రామ పంచా యతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ హెచ్ఎం వెంకటస్వామి, ఉపాధ్యాయులు రంగనాథం విజయలక్ష్మి, పద్మావతి, వహీదా, రెహామాన్, సుబ్రహ్మణ్యం, అనిల్ కుమార్ హాజరయ్యారు. పాఠశాలలో 1998-99 పదవ తరగతి విద్యను అభ్యసించిన 60 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు కలిసి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు చదువు చెప్పాము. అందులో చాలామంది ఉద్యోగాల్లోను వ్యాపారాల్లోనూ స్థిరపడ్డారు. మెరుగైన జీవితాలను అనుభవిస్తున్నారు. మాకు చాలా సంతోషంగా ఉంది. ఇప్పటికీ సమాజంలో చదువుకోలేని నిరుపేదలు చాలామంది ఉన్నారు. అలాంటి వాళ్లకు తమ వంతు సహాయ సహకారాలు కచ్చితంగా అందించాలని తెలియజేశారు. జీవితంలో చదువు ఒక్కటే ఉంటే చాలు ప్రపంచంలో ఏ మూలకు వెళ్లిన ధైర్యంగా దర్జాగా బ్రతకవచ్చు అని అన్నారు. చదువు మన జీవితాలకు వెలుగునిస్తుంది. చదువుకున్న వాళ్లే సమాజాన్ని మార్చగలరు. దేశాన్ని అభివృద్ధి చేయగలరు. ప్రభుత్వ ప్రైవేటు బడులలో ఎక్కడ చదువుకున్న సమాజంలో ధనిక పేద అనే తేడాలు లేకుండా దొరికేది చదువు ఒక్కటే అని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. జ్ఞాపకార్థం మెమొంటోలు అందజేశారు. అలాగే పాఠశాలకు 2 బీరువాలు, 4 బల్లలు, 50 కుర్చీలు పరీక్షలు రాసేందుకు ఉపయోగపడే 70 అట్టలు అందజేశారు. ఆనాటి జ్ఞాపకాలను విద్యార్థులు ఉపాధ్యాయులు సంతోషంగా గుర్తు చేసుకుంటూ సహబంతి భోజనం చేశారు. ఇక సెల్ఫీలు ఫోటోలతో కోలాహలం చేస్తూ ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు.

## నేడు జరిగే పొలికేక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పత్రిక విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకులు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు, కేపీ నారాయణ స్వా మి, చిన్న పెద్దన్న మాట్లాడుతూ. . ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నేడు(సోమవారం) జరగబోవు ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పొలికేక భారీ ర్యాలీని విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా నలుమూలల దళిత బడుగు బలహీన వర్గాల మహిళలు ఆర్డిటి వారి సహకారంతో లబ్దిపొందిన ప్రతి ఒక్క పౌరుడు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు చెర్రోళ్ళ రామంజి, రమణ, నాగభూషణ, అనిల్, ఆలమూరు ఓబులేసు, పకీరప్ప, ఏసు పాదం, మురళి సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏను వెంటనే రెన్యూవల్ చేయాలి


ప్రచారం నిర్వహిస్తున్న గ్రామస్తులు, ఇతర సభ్యులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేయాలని సోమ వారం నిర్వహించే ఛలో అనం తపురంకి రావాలని విస్తృత ప్రచారంలో భాగంగా అనంతపురం రూరల్ 13 గ్రామాలలో ప్రచారం చేస్తూ సోములదొడ్డి, చంద్రబాబు నగర్, ఎన్ఆర్ కాలనీలో ప్రచారం చేస్తూ అన్ని గ్రామాలలో దండోరా వేస్తూ..అనంతపురం టవర్ క్లాక్ దగ్గర ఉన్న ఆర్ట్స్ కాలేజ్ మైదానం దగ్గరకు రావాలని ప్రచారం చేశారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ అధినేత వారి మంత్రులు కూడా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రి (హోమ్) అమిత్ షాను కలిసి విషయం తెలిపి లెటర్ కూడా పెట్టిన కేంద్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. సోమవారం ఛలో అనంతపురం విచ్చేసి పదివేల మంది ర్యాలీలో మీరు కూడా భాగస్వామ్యులై ఆర్డిటిని కాపాడుకోవడానికి పొలికేక వేసి ఢిల్లీకి వినపడేలా చేసి మన ఆర్.డి.టి ని రక్షించుకొని మన ఉమ్మడి జిల్లా ప్రజలకు, మన పిల్లల బంగారు భవిష్యత్తు ఆర్.డి.టి ద్వారా చేయించుకుందామని విన్నవించారు.

## ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గంగాధర్


సుధాకర్


నారాయణ స్వామి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గంగాధర్‌ను నియమించారు. ఆదివారం రుద్రంపేట వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర వాల్మీకి ఉద్యోగుల మహాసభ లో రాష్ట్ర వాల్మీకి ఉద్యోగుల సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కర్నూలు జిల్లా లక్ష్మినారాయణని, కోశాధికారిగా సత్యసాయి జిల్లా నుండి ఈశ్వరయ్యగారిని ఎన్నుకున్నారు. కార్యవర్గమునలోకి రాష్ట్రంలోని అన్ని జిల్లా నుండి కార్యవర్గ సభ్యులుగా తీసుకోవడం జరిగింది.

కార్యక్రమమునకు అనంతపురం కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, విశాఖపట్నం మొదలగు జిల్లాల నుండి 300 మంది సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అనంతపురం జిల్లా కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా నారాయణ స్వామి, కోశాధికారిగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక్కొక్క కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## రాష్ట్ర మహాసభలలో నూతన ఎన్నిక కమిటీ



మాట్లాడుతున్న రాష్ట్ర సిఐటియు ఉపాధ్యక్షులు ఓబులు



రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జీ, వరలక్ష్మి



ప్రధాన కార్యదర్శి రమాదేవి



రాష్ట్ర కోశాధికారి ఎం ,నాగమణి

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారమే అజెండాగా పోరాటాలుకార్మికులను నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదు .అనంతలో ముగిసిన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్ర మహాసభ లురాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక .అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వరలక్ష్మి, దయా రమాదేవిమధ్యాహ్న భోజన పథకం కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే అజెండాగా భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని ప్రజా కార్మిక సంఘాల నేతలు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా రెండు రోజులుగా జరిగిన ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు చైతన్య భరితంగా సాగాయి. గణేనాయక్ భవన్‌లోని రంజనా నీరులా ప్రాంగణంలో ఆదివారం రెండో రోజు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వరల క్ష్మి అధ్యక్షతన జరిగిన మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పాల్గొన్న ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. భవిష్యత్ పోరాటాలే అజెండాగా పలు తీర్మాణాలు చేశారు. ఈ తీర్మాణాలకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మహాసభల ముగింపు సందర్భంగా పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా కార్మిక, కర్షక సంఘాల నాయకులు మద్దతుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపా ధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ పరిష్కారం చూపలేక పోతోందన్నారు. ప్రభుత్వాల్లో మనుషులు మారుతు న్నారే తప్ప విధానాలు మారలేదన్నారు. ప్రపంచ బ్యాంకు ప్రపంచీకరణ విధానాలు అనుసరిస్తు ప్రజలపై భారాలు మోపుతున్నాయని తెలిపారు. అదాని, అంబాని ఆస్తులు పెంచడానికి కార్పొరేట్ విధానం తీసుకొచ్చి విద్య, వైద్యం రంగాల సేవలు ప్రజలకు దూరం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోనూ పి4 విధానం అంటూ దత్తత తీసుకుంటామంటూ మాటల్లో చెప్పడం తప్ప చేతల్లో ఏమి లేదన్నారు. ఉచితంగా అందాల్సి న సేవలను ప్రయివేటీకరిస్తే ఎలా పేదరికం తగ్గుతుందని ప్రశ్నించారు. మోడీ చంద్రబాబులు పేదరికాన్ని పెంచుతు న్నారని విమర్శించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా మాట్లాడు తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ.3 వేలు చెల్లించడం సరికాదన్నారు. గతంలో 13900 కోట్లు కేటాయిస్తే 202526కు రూ. 12500 కోట్లు కేటాయించిందన్నారు. కార్మికులు 3 గంటలు మాత్రమే పని చేస్తున్నారంటూ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం అన్యా యంగా ఉందన్నారు. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క వేతనం చెల్లిస్తున్నా రన్నారు. కేరళలో 16 వేలు, హర్యానాలో 7,500, కర్నాటకలో 4, 500, ఆంధ్రప్రదేశ్‌లో 3 వేలు వేతనాలు ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికులకు 15 వేలు కనీస వేతనం ఇవ్వాలని బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ కర్నాటక తరహాలో ఇవ్వాల న్నారు. ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో వేతనాలు ఇస్తున్నట్లు కార్మికులకు 12 నెలలు వేతనాలు ఇవ్వాల్సి ందేనన్నారు. డిమాండ్ల సాధనకు డిసెంబర్‌లో కేంద్ర మంత్రుల నివాసాల వద్ద దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ కనీస వేతనాల అమలు, ప్రమాద బీమా, మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ.లక్ష, గాయాలైన వారికి వైద్య ఖర్చులకు రూ.75 వేలు ఇవ్వాలన్నారు. గ్యాస్, స్టౌవ్‌లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. 2 జతల యూనిఫాం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ 5వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా జి.వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా దయా రమాదేవి తిరిగి ఎన్నికయ్యారు. రాష్ట్ర కోశాధికారిగా మద్దూరి నాగమణి అనంతపురంతో పాటు ఆఫీస్ బేరర్స్ మహాలక్ష్మి శ్రీకాకుళం, సుధారాణి విజయనగరం, వై.శాంత పార్వతిపురం, మంగశ్రీ విశాఖపట్టణం, వరలక్ష్మి అనకాపల్లి, నాగవరలక్ష్మి అంబేద్కర్ కోనసీమ, నాగమణి ఏలూరు, సుప్రజ ఎన్టీఆర్‌జిల్లా, సమ్మక్క కృష్ణా జిల్లా, శివ కుమారి పల్నాడు కల్పన ప్రకాశం, ఎస్‌కె. రెహాన్ నెల్లూరు, కె.విజయమ్మ తిరుపతి ని ఎన్నుకున్నారు. 41 మందితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.

## అంగన్వాడి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సిందే

### గుజరాత్ హైకోర్టు తీర్పు రాష్ట్రంలో అమలు చేయాలిసిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో స్థానిక హెచ్.ఎల్.సి కాలనీ మెడికల్ హాల్ నందు ఆదివారం పోరాడి విజయంసాధించిన మినీ అంగన్వాడీలు మెయిన్ వర్కర్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా అభినందన సభ నిర్వహించడమైనది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శకుంతల అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి జే రమాదేవి మాట్లాడుతూ పోరాట ఫలితంగానే మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా ప్రభుత్వం అప్గ్రేడ్ చేసిందని అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజే యడమైనది. ఈ సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఓబులు మెడికల్ రెప్రజెంట్ యూనియన్ నాయకులు రాజమోహన్ సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని అనేక సంవత్సరాల ఐక్య పోరాటాలు. నిర్వహించడంతో రాష్ట్ర ప్రభుత్వం 4687 మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో 42 రోజుల సమ్మె చేసిన సందర్భంగా మినీ సెంటర్ మెయిన్ సెంటర్ గా మారుస్తామని హామీ ఇచ్చిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 15 నెలల కాలంలో మరల పోరాటం చేయడంతో మార్పు చేసినట్లు చెప్పారు రాష్ట్రంలో మిగిలిన 1810 సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని అంతవరకు వారికి కూడా మెయిన్ వర్కర్కు ఇస్తున్న వేతనంతో సమానంగా వేతనం చెల్లించాలని డిమాండ్ చేసారు. పెరుగుతున్న కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా కోశాధికారిక అత్తయ్యని ప్రాజెక్ట్ శ్రీదేవి, రేష్మ, మహాలక్ష్మి ,ధనలక్ష్మి ,విజయ కళ్యాణి అలాగే జిల్లాలో పదోన్నతి పొందిన వర్కర్లందరూ హాజరు హాజరయ్యారు.

## నీరాజనాలు, నివాళులతో సాగిన తోపుదుర్తి భాస్కర్ రెడ్డి అంత్యక్రియలు

### భారీగా తరలివచ్చిన అభిమానులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు - కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు









ఆత్మకూరు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ప్రముఖ సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ నేత, తోపుదుర్తి భాస్కర్ రెడ్డి భౌతిక కాయానికి ఆదివారం కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతపురం నగరంలోని రామచంద్ర నగర్ ఇంటి వద్ద నుంచి ప్రారంభమైన అంతిమయాత్రకు అడుగడుగున నీరాజనం పలికారు.వేల సంఖ్యలో అభిమానులు,కార్యకర్తలు జన సందోహం మధ్య తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతదేహాన్ని ఒక వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. రామచంద్రనగర్ స్వగృహం నుండి సప్తగిరి సర్కిల్ మీదగా, రాంనగర్, రుద్రంపేట, ఆలమూరు రోడ్ నుండి తీసుకెళ్లగా, వాహనం నుండి అభిమానులు కార్యకర్తలు, సహచరులు, ద్విచక్ర, కార్లు, బొలెరో వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ నేపథ్యం లో బ్రాహ్మణ యాలేరులో ప్రజలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పూలు చల్లుతూ, తమ అభిమాన నేతకు నివాళులు అర్పించారు. అనంతరం మదిగుబ్బ క్రాసు వద్ద మదిగుబ్బ గ్రామ ప్రజలు కార్యకర్తలు అభిమానులు పార్థివదేహం వద్ద కన్నీరు పెడుతూ నివాళులర్పించారు. అనంతరం సనప గ్రామంలో అభిమానులు కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొని డప్పు మేళాలతో తోపుదుర్తి గ్రామం వరకు వెళ్లారు. తోపుదుర్తి గ్రామానికి వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డిని కడచూపు చూసిన కుటుంబ సభ్యులు కన్నీటి పర్యవంతమయ్యారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి సొంత వ్యవసాయ భూములో అంత్యక్రియలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి సోదరులు,రాప్తాడుమాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి , తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ సొసైటీ డైరెక్టర్ ఆత్మరామ్ రెడ్డి, వైసిపి మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , మండల వైసీపీ నాయకులు వాసుదేవ రెడ్డి, ఫణిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి,వేల సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వమత ప్రార్థన నిర్వహించిన జిల్లా ఎస్పీ









సత్య సాయి మహాసమాధి, దుర్గామాత ఆలయం, మసీదు చర్చిలలో ప్రార్థన నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ సతీష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే సర్వమత ప్రార్థనలు నిర్వహించి ప్రత్యేకత చాటుకున్నారు. భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధి తో పాటు, దుర్గమ్మ గుడి, మసీదు, చర్చిలలో ప్రత్యేక ఎస్పీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా మత సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రార్థన నిర్వహించిన అనంతరం అర్చకులు, మత పెద్దల ఆశీర్వచనాలు అందుకున్నారు.

## స్వామీ..! మిమ్మల్ని పట్టించుకొనే నాథుడే లేడా...?

### పూజలకే పరిమితమైన శ్రీ మలోబులేశ్వర స్వామి - అపరిశుభ్రత మధ్య స్వామి వారి దేవాలయం..!







శ్రీమలోబుల లక్ష్మినరసింహస్వామి ఆలయం చుట్టూ నెలకొన్న అపరిశుభ్రత

ఆత్మకూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సాక్షాత్తు వారంలో రెండు, మూడు రోజులు వందల సంఖ్య లో భక్తులతో కిటకిటలాడే ఆత్మకూరు మండలం పంపనూరు వద్ద గల కొండపై వెలసిన శ్రీ మలహోబిల లక్ష్మినరసిం హస్వామి ఆలయం అనునిత్యం పూజలు జరుగుతున్నప్పటికి, ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వివాహం లాంటి శుభకార్యా లతో ఆలయం ప్రతి వారం భక్తులతో కిటకిటలాడుతుంది.అంతే కాకుండా పూర్వ కాలం నుండి స్వామి వారి ఆలయంకు స్వామి వారి భూముల ద్వారా ఏడాదికి వేలాధి రూపాయలు చేకూతుంది.అదే విధంగా ప్రతి వారం జరిగిన పూజల్లో భక్తులు చెల్లించే కానుకలు రూపాన ఆదాయం ప్రతి ఏడాదికి లక్షలా ది రూపాయలు స్వామి వారికి ఆదాయం సమకూరు తుందనేది నగ్నసత్యం. ఇంతా ఆదాయం సమకూరుతున్న స్వామి వారి ఆదాయంలో కనీసం ఒక స్వీపర్ని ఏర్పాటు చేసుకోలేని దౌర్భగ్యం నెలకొంది. ఆలయం చుట్టూ ఆవరించి ఉన్న చెత్తాచదాం, మురికినీరు,అపరిశుభ్రత వల్ల స్వాముల వారి ఆలయం చుట్టూ చెత్తా చెదారం నిండి ఉండటంతో భక్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భక్తులు పూజించే సాక్షాత్తు స్వాముల వారి ఆలయం చుట్టూ ఇలా ఉంటే ఆలయ నిర్వహణాధికారి, సిబ్బంది పనితీరు నిర్లక్ష్యానికి నిలువట ద్దమని చెప్పవచ్చును.భక్తులు పూజించే దేవుని ఆలయ ఆవరణాన్ని పట్టించు కోని అధికారులు, ఇక సామాన్య ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పిన, అపరిశుభ్రతపై ఎంత మాత్రం దృష్టిసారిస్తున్నారనేది ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు సంబంధిత నిర్వాహకులకు సాక్షాత్తు స్వాములు వారు కళ్ళు తెరిపిస్తారో.. .లేదో..వేచి చూడాల్సి ందే

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా.. ?

### - ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు





మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(1938) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక విబీవీ హోం నందు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. డీఈవో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు ఒక ప్రత్యేక చొరవతో పనిచేసి జిల్లా విద్యా వికాసాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుభాకాం క్షలు తెలియజేశారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృయరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెల లు గడిచినా కూడా ఇప్పటికీ లక్షలాదిమంది ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు, 4 విడతల డిఏలు, ఆర్థికేతర అంశాలు కూడా ఏ ఒక్కటీ పరిష్కా రం చేయకపోవడం దారుణం అని, ప్రభుత్వాలు చెప్పుకుం టున్న సంక్షేమ ంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం ఉన్నట్లా..? లేనట్లా.. ? అన్న అనుమానాలు వ్యక్తం చేశారు.కనీసం దసరా సందర్భంగా నైనా పెండింగ్ డీఏలు వెంటనే ప్రకటించాలని, 12వ పిఆర్సి కమిషన్‌ను నియమించి 30 శాతం ఐఆర్ అమలు చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ తిరుమల హాస్పిటల్ ఎండి డాక్టర్ సింధు హాజరై మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారాల గురించిన తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయు లను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, విశ్వనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రఫీ, జిల్లా గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, ఐఫియా కమిటీ సభ్యులు సత్య ప్రసాద్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, అసోసియేట్ అధ్యక్షులు పోతులయ్య, అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, జిల్లా కార్యదర్శి అశోక్ నాయక్, ఉపాధ్యక్షులు వజీర్ భాష, సాయినాథ్‌రెడ్డి, రామాంజనేయులు, సన్మాన గ్రహీతలు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఫెడరేషన్ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సేవా దృక్పదం లయన్స్‌క్లబ్ లక్ష్యం

### - డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు వెల్లడి - ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన



కంటిచూపు మందగించిన వ్యక్తి కళ్ళను పరీక్షిస్తున్న డాక్టర్ సంజయ్.



లయన్స్‌క్లబ్‌లో బాగస్వాములైన వారిని సన్మానిస్తున్న దృశ్యం.

పామిడి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సేవా దృక్పదం లయన్స్‌క్లబ్ లక్ష్యం అని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, ఆసంస్థ వ్యవస్థాక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు ఆదివారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ సృష్టిలో మానవజన్మ అద్భుతమైనదని అందులో కంటి చూపు దేవుడు ఇచ్చిన వరం అంటూ ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయ కుండా పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఈక్రమంలో తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలిపారు. అధ్య క్షులు రఘువీర్‌రావు మాట్లాడుతూ కంటిచూపు జీవత గమ్యానికి మార్గాన్ని చూపిస్తుందన్నారు.

సేవా కార్యక్రమా లే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ కమిటీ ముం దుకు సాగుతోందన్నారు. అనంతరం బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యనిపుణులు డాక్టర్ సంజయ్ కంటి చూపు మందగించిన 120 మందిని పరీక్షించి వారిలో 45 మందిని ఆపరే షన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలు చేయించుకోవటానికి వచ్చిన వారితో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన లభించి నట్లైంది. అద్యక్షులు రఘువీర్ రావు కంటి వైద్యశిభిరానికి వచ్చిన వారందరికీ అన్నదానం చేశారు. ఇదిలా వుండగా లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగ స్వాములైన వారిని ఘనంగా సన్మా నించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్స్ డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ శాంతిప్రియ, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివా సులు, ఉపాధ్యక్షులు జయరాం, సహాయ కార్యదర్శి ముండే షేక్షావలి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పత్రా నరేష్‌కుమార్, డైరెక్టర్లు అరుణ, మహేష్, నాగరాజు, మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్, శంకరకంటి ఆసుపత్రి మేనేజర్ శివ, లక్ష్మీ, శంకర్‌కంటి హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



భూమా అఖిల ప్రియ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

.శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో తిరుపతిలో రెండు రోజుల పాటు జరుగుతున్న మహిళా సాధికారతపై పార్లమెంటరీ, శాసనసభ కమిటీల సమావేశంలో మొదటి రోజు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్‌పర్సన్ హరివాన్స్ నారాయణ్‌సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మహిళా సాధికారత కమిటీ పార్లమెంట్ చైర్మన్ పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణమరాజు, మంత్రులు పయ్యావుల కేశవ్, అణగాని సత్యప్రకాష్, పార్లమెంటరీ, శాసన సభ సభ్యులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. దేశంలో మహిళా సాధికారత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు.

## తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటు

### - వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి



తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి



తోపుదుర్తి కవితను ఓదార్చుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్‌సిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి నివాసానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి ఆకస్మిక మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## కొడవండ్లపల్లి పెద్దమ్మతల్లికి జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

### - భారీగా హాజరైన టిడిపి కార్యకర్తలు



పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి



యల్లనూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని కొడవండ్లపల్లి గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా జె.సి ప్రభాకర్‌రెడ్డికి టిడిపి నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డి పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన వారికి జె.సి ఆధ్వర్యంలో కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. అలాగే జె.సి ప్రభాకర్‌రెడ్డి చింతకాయమందలో కేశవరెడ్డిని పరామర్శించి అనంతరం తిమ్మంపల్లిలో వెలసిన ఆంజనేయస్వామి, శ్రీలక్ష్మీ వెంకటరమ ణస్వామి ఆలయాల్లో టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, డైరెక్టర్ దొడ్లో సుబ్బారాయుడు. టిడిపి నాయకులు రవీంద్రరెడ్డి, జనార్దన్‌రెడ్డి, జయరాం కృష్ణ, మోహన్‌నాయుడు, రత్నమయ్య, పాపానాయుడు, డిష్ రాము, రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి డిఆర్ఓ ఏ.మలోల

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డిఆర్ఓ ఏ.మలోల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్ఓ విజ్ఞప్తి చేశారు. ..నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.